ప్రజాశక్తి
శనివారం 1, ఏప్రిల్ 2023
5
శ్రీ సత్యసాయి



ఆదర్శ దంపతులుగా మెలగండి

ప్రజాశక్తి - మడకశిర

సీతారాముల కళ్యాణంతో పాటు నిర్వహించిన సామూహిక వివాహాల్లో ఒక్కటైన నిరుపేద నూతన దంపతులు ఆదర్శ దంపతులుగా నిలవాలని పట్నాయకనహళ్లి పీఠాధిపతి అవధూత స్వామీజీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నీలకంఠాపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 నిరుపేద జంటలకు సామూహిక వివాహాలు జరిపారు. అనంతరం వందేమాతరం శ్రీనివాసులచే నీలకంఠాపురం దేవస్థానానికి సంబంధించిన భక్తి గీతాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఈరన్న, నరసింహమూర్తి, ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రవి శంకర్ తదితర నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో మీనాక్షి

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

డీఈవో మీనాక్షి

ప్రజాశక్తి-కొత్తచెరువు

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున వాటికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిఇఒ మీనాక్షి తెలిపారు. శుక్రవారం స్థానిక డిఇఒ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 424 పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 125 సెంటర్లలో పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఆయా సెంటర్లలో ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశామన్నారు. మండలాల్లోని పరీక్ష సెంటర్లలో ఫర్నీచర్, తాగునీటి సౌకర్యం, గదులలో వెలుతురు ఉందో లేదో పరిశీలించి రిపోర్టును ఎంఇఒల ద్వారా తెప్పించుకున్నామని చెప్పారు. పరీక్ష జరిగే కేంద్రాల్లో చిప్స్ స్క్వాడ్, ప్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష జరిగే కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్లు, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్తు కోతలు లేకుండా చూడాలన్నారు. పరీక్ష జరిగే కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ నిషేధించామన్నారు. పరీక్ష జరిగే మండల కేంద్రాల్లో నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:45 గంటల వరకు పరీక్షలు జరగుతాయని తెలిపారు. పరీక్ష రాయు విద్యార్థులు ఉచితంగా హాల్ టికెట్‌ను చూపించి బస్సులో ప్రయాణం చేయవచ్చన్నారు. కదిరి ప్రాంతంలో ఐదు సెంటర్లలో సీసీ కెమెరాలు, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు పరీక్షలు జరుగు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్, డిఇఒ పరిశీలిస్తారన్నారు. స్ట్రాంగ్ రూము కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసి సెట్ వన్, సెట్ టు ప్రశ్నాపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు తరలిస్తామని తెలియజేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏడీ నాగరాజు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం 'పది'లం..

విద్యార్థుల ఉన్నత భవితకు పునాది పదోతరగతి. శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అయితే మంచి మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. టెన్త్ ప్రశ్నపత్రంలో నమూల మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగా, ఏప్రిల్ 3 నుంచి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం..

టెన్త్ ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక దృష్టి
ప్రభుత్వ పాఠశాలల్లో కసరత్తు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

విద్యార్థి దశలో తొలి పబ్లిక్ పరీక్షలు పదో తరగతితోనే ప్రారంభమవుతాయి. విద్యార్థి భవిత కూడా ఈ పరీక్షలపైనే ఆధారపడి ఉంటుంది. గతంలో ఆరు సబ్జెక్టుల్లో 11 పేపర్లకు పరీక్షలు నిర్వహించేవారు. కోవిడ్ కారణంగా 2020, 2021 సంవత్సరాల్లో పరీక్షలు నిర్వహించకుండానే పదోతరగతి విద్యార్థులను ప్రభుత్వం ఉత్తీర్ణులను చేసింది. గతేడాది సైన్స్ సబ్జెక్టులో రెండు పేపర్లు, మిగిలిన ఐదు సబ్జెక్టులకు ఒక్కో పేపరు వంతున మొత్తం 7 పేపర్లకు పరీక్ష నిర్వహించింది. ఈ ఏడాది ప్రతి సబ్జెక్టుకు ఒక పేపరు చొప్పున 6 పేపర్లు రాయాల్సి ఉంది. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల గడువు సమీపిస్తుండడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. తొలి పబ్లిక్ పరీక్షలు కావడంతో విద్యార్థులు ఒత్తిడికి గురికావడం సర్వసాధారణం. ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివితే మంచి మార్కులు సాధించవచ్చని సబ్జెక్టు నిపుణులు చెబుతున్నారు

ధర్మవరం మున్సిపాల్టీలో 2510 మంది విద్యార్థులు ఈసారి టెన్త్ పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో పాధ్యాయులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులను ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం రెండేసి గంటల పాటు అదనంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొని సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సమ్మేటివ్-1 పరీక్ష ఫలితాల్లో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులు ద్వారా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.



ధర్మవరం పాఠశాలలో స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం



ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం. ధర్మవరం మండలం, మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు 31 ఉన్నత పాఠశాలల నుంచి 2510 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. ఇప్పటికే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాం.

- సుధాకర్ నాయక్, ఎంఇఒ, ధర్మవరం

ప్రణాళికాబద్ధంగా..



ఉత్తమ ఫలితాలను సాధించేందుకు వీలుగా పదోతరగతి విద్యార్థులకు ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇస్తున్నాం. కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన సాగిస్తున్నాం. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు **- ఉమాపతి, హెచ్‌ఎం, బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల**

ఒత్తిడి వద్దు..

పరీక్షలు సమీపిస్తుంటే కొందరు విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. దీని వల్ల ప్రయోజనం ఉండదు. ప్రణాళికబద్ధంగా చదవాలి. కొందరు రాత్రంతా మెలకువగా ఉండి చదివేందుకు ప్రయత్నిస్తారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపాలి. అవకాశం ఉంటే సెల్‌ఫోన్లు టీవీలు బంద్‌చేసి పిల్లల పక్కన కూర్చుని చదివించాలి. ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలి. మానసిక సంసిద్ధతతోనే సత్ఫలితాలు సాధించగలం.

- ఇందురేఖ, ప్రభుత్వ వైద్యురాలు

పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి
డిఇఒ మీనాక్షి

త్వరలో జరగనున్న పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించేలా విద్యార్థులు చదుకోవాలని ఇన్‌ఛార్జి డిఇఒ మీనాక్షి సూచించారు. గురువారం రాత్రి ఆమె ధర్మవరంలో పదవ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి వారు ఎలా చదువుతున్నారో పరిశీలించారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యంగా ఉండాలని, తెల్లవారుజామున లేచి చదవాలన్నారు. టివిలు, సెల్‌ఫోన్లు చూడొద్దని విద్యార్థులకు సూచించారు. డిఇఒ వెంట బిఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాల హెచ్‌ఎం రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.



ఇంటి వద్ద విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

ఐసిడిఎస్ నూతన ప్రాజెక్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-సోమందేపల్లి

చిన్నారులకు త్వరితగతిన సేవలను అందించడానికి నూతన ఐసిడిఎస్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసిందని, తద్వారా మరింత వేగవంతంగా సేవలు అందించాలని పెనుకొండ ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం సోమందేపల్లి గ్రామంలోపి మణికంఠ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన ఐసిడిఎస్ ప్రాజెక్టును ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు మండలాలకు కలిసి సోమందేపల్లిలో ఐసిడిఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒలు శాంతలక్ష్మి, రెడ్డి రమణమ్మ, అనురాధ, సూపర్ వైజర్లు సుజాత, పుష్పలత, శాంతి, అనిత, సునీత బాయ్, రజిత, శ్రీలక్ష్మి, సిఐటియు నాయకులు వెంకటేష్, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి, శోభారాణి, ప్రమీల, సరిత, చంద్రకళ, ప్రతిభ, నాగరత్న, రాధ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో మహిళలకు ఉన్నత స్థానం

నంబులపూలకుంట : వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉన్నతస్థానం కల్పించామని స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా సంబరాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభివృద్ధే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం మహిళలు జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచులు, పలువురు నాయకులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

హిందూపురం : మహిళాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో హిందూపురం రూరల్ మండల వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీతో పాటు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మాజీ సమన్వయ కర్త కొండురు వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ నాగభూషణ, రూరల్ మండల కన్వీనర్ బసిరెడ్డి, ఎంపిడిఒ నరేంద్ర కుమార్, ప్రత్యేక అధికారి రమేష్, పురుషోత్తం రెడ్డి, వైస్ఎంపిపితో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళా సంఘ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తత అవసరం

పుట్టపర్తి రూరల్: మలేరియా, డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి ప్రతి శుక్రవారం డ్రై డే డ్రైవ్ ని నిర్వహించాలని డీపీఎంవో డాక్టర్ కేసి కుళ్ళాయప్ప నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పుట్టపర్తి మున్సిపాల్టీలోని 10, 11 వ వార్డుల్లో పర్యటించారు. ప్రజారోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ నగేష్, ఎఎం లక్ష్మానాయక్, సూపర్వైజర్లు రమణయ్య, నాగరత్నమ్మ, పిహెచెం లలిత కుమారి, ఎఎన్ఎం సుహాసిని, ఆశా వర్కర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తనకల్లు : బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మిక, కర్షకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీకి సంబందించిన గోడ పత్రికలను శుక్రవారం విడుదల చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బి రెడ్డి, వివి రమణ, కెవి రమణ, రైతు సంఘం మండల నాయకులు శివన్న, సిఐటియు మండల కార్యదర్శి నరసింహారెడ్డి, సభ్యులు రామంజులు, నారాయణ, క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 5న చేపటేట చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను సిపిఎం నాయకులు విడుదల చేశారు. నాయకులు ఫకృద్దీన్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు.

నల్లచెరువు : బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతుసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు చలో ఢిల్లీకి సంబందించిన గోడపత్రికలను నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా నాయకులు బడా సుబ్బి రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, నారాయణ, క్రిష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ఒరిగిందేమీ లేదు

యువగళం పాదయాత్రలో నారా లోకేష్



నారా లోకేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న డిడిపి నాయకులు

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ఒరిగిందేమీ లేదని..జగన్ బిసిలను మాటలతో మభ్యపెడుతున్నాడని.. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం యువగళం పాదయాత్ర చెన్నేకొత్తపల్లి మండలంలోని కోన క్రాస్ విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. దేవరకొండ ప్రాంతంలోని జలాశయ ముంపు రైతులతో సమావేశం నిర్వహించారు. బిసిలతో భేటి అయ్యారు. యర్రంపల్లి వద్ద జాకీ పరిశ్రమ భూ బాధితులతో సమావేశమయ్యారు. నాగసముద్రం గేటు వద్ద ఆటో డ్రైవర్లు, మెకానిక్కులతో ముచ్చడించారు. నాగసముద్రం గ్రామంలో స్థానికులతో భేటి అయ్యారు. ఉప్పరవాండ్లపల్లి కొట్టాల వద్ద సత్యసాయి నీటి సరఫరా కార్మికులతో సమావేశమయ్యారు. ప్యాదిండి గ్రామ సమీపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ బిసిలకు అనేక పదవులిచ్చామని చెబుతూ వారిని మాటలతో మభ్యపెడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంతో కింది స్థాయి బిసిలకు న్యాయం జరగలేదన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు వైసిపి ప్రభుత్వం తొలగించడంతో 16 వేల పదవులను బిసిలు కోల్పోయారన్నారు. టిడిపి స్థాపనతోనే బిసిలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని నారా లోకేష్ స్పష్టం చేశారు. బిసిలకు సంక్షేమ పథకాలను పక్కాగా అమలుచేస్తామని అన్నారు. సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎండను సైతం లెక్క చేయకుండా తనతో పాటు పాదయాత్రను ముందుకు సాగిస్తున్న ప్రతి కార్యకర్తకూ రుణపడి ఉంటామని చెప్పారు. వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని కేసులూ కొట్టివేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకులు పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల కుటుంబం ప్రజలతో మమేకమవుతుంది
మాజీ మంత్రి పరిటాల సునీత

పరిటాల కుటుంబం ప్రజలతో మమేకమవుతుందని మాజీ మంత్రి సునీత అన్నారు,. టిడిపి హయాంలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టకపోగా.. ఉదయం లేచినప్పటి నుండి పరిటాల కుటుంబాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. విమర్శలు మాని నియోజగకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. మేము సైతం అంటూ పరిటాల కుటుంబం వెంట ఉన్న ప్రతి కార్యకర్తకూ సునీత ధన్యవాదాలు తెలియజేశారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా మార్చడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని సిఎం లక్ష్యసాధనలో అందరూ భాగస్వాములు అవుదామని కలెక్టర్ బసంత్ కుమార్, ఎస్పి రాహుల్ దేవ్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తొలిసారి జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చైర్మన్ గా, ఎస్పి కన్వీనర్ గా కమిటీ సభ్యులుగా పెనుకొండ సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, విద్యాశాఖ అధికారి, డి ఎం హెచ్ ఓ లు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎఎస్పి రామకృష్ణ ప్రసాద్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో భాగ్యరేఖ, డి ఎం హెచ్ ఓ ఎస్ వి కష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, కలెక్టరేట్ తహాశీల్దార్ అనుపమ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఇఫ్తార్ విందు

హిందూపురం : పవిత్ర రంజాన్ ను పురస్కరించుకుని ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అల్ హి లాల్ ఫంక్షన్ హాల్ లో పట్టణ వ్యాప్తంగా ఉన్న ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని పాటు ప్రభుత్వ ఖాజీలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్ జబివుల్లా, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు మార్కెట్ చాందు, ఖలీల్, మాజీ ముత్వల్లీ కలీం, ముత్వల్లీ నూరూల్లా, ముస్లీం సోదరులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సర్దుబాటు ఛార్జీల పేరుతో మోపిన భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-సోమందేపల్లి

అదనపు సర్దుబాటు చార్జీల పేరుతో కేంద్ర ప్రభుత్వం వినియోగ దారుల పై మోపిన భారాలను తగ్గించాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇఎస్. వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమని నోటిఫికేషన్ ఇస్తూ దొంగ చాటున అదనపు సర్దుబాటు చార్జీల పెంపు భారం మోపి వినియోగ దారులను మోసం చేసిందన్నారు. ఇప్పటికే 2014 నుండి 2019 వరకు వినియోగించిన విద్యుత్ యూనిట్‌కు 45 పైసలు చొప్పున రూ. 2480 కోట్లు అదేవిధంగా మరో మారు 2020 నుండి 2021 వరకు ఉపయోగించిన విద్యుత్ యూనిట్‌కు 65 పైసలు చొప్పున రూ. 1408 కోట్లతో పాటు ప్రస్తుతం 2023 ఏప్రిల్ నుండి మరో రూ.3083 కోట్ల భారాన్ని పేదలపై మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాల చేకూర్చి, రాష్ట్ర ప్రజానీకంపై భారాలు మోపుతోందని విమర్శించారు. సిపిఎం జిల్లా సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన సర్దుబాటు చార్జీలను తక్షణ తగ్గించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తన ఆలోచనలను ఉపసంహరించుకునే వరకు సిపిఎం దశల వారి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి శాఖ కార్యదర్శి రాజగోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప, జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ, రవి, సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, రామాంజనేయులు, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు శీలా నారాయణస్వామి, బెస్త కిష్టప్ప, ఉప్పర కిష్టప్ప , మగ్గం రామాంజనేయులు , దేవంగం వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే, తదితరులు

నారనాగేపల్లి కాజ్‌వే నిర్మాణానికి శంకుస్థాపన

రొద్దం : మండలంలోని రొద్దం నుంచి నారనాగేపల్లి వెళ్లేదారిలో పెన్నా నదిలో చేపట్టిన కాజ్ వే నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే శుక్రవారం భూమిపూజ చేశారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో పెనుకొండ పావుగడ ప్రధాన రహదారి నుండి దొడగట్ట రాష్ట్ర సరిహద్దు వరకు (10 కిలోమీటర్లు) మేరకు రోడ్డు వెడల్పు చేసి పటిష్ట పరిచేందుకు, పెద్దకోడిపల్లి నుండి నారనాగేపల్లి (14 కిలోమీటర్లు) వరకు రోడ్డు నిర్మాణానికి అంచనా మొత్తం రూ. 20 కోట్ల సిఐఆర్ఎఫ్ నిధులతో నిర్మిస్తున్నారు. ఈ పనులలో భాగంగా నారనాగేపల్లి కాజ్వే బ్రిడ్జ్ ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు, రొద్దం మండల ప్రజా ప్రతినిధులు, ఎంపిపి చంద్రశేఖర్, కన్వీనర్ తిమ్మయ్య, బి నారాయణ రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాస్, రవిశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

తలుపుల : చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని కదిరి తూర్పు ఐసిడిఎస్ సిడిపిఒ రాధిక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జీవనజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునిస్వామి, ఎంపీడీవో రామా నాయక్, మండల విద్యాధికారి వెంకట్రాముడు, హెల్త్ సిబ్బంది వెంకట లక్ష్మమ్మ, అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నిహారిక, దీప బాలింతలు, గర్భిణులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి యోగి వేమన బ్రహ్మోత్సవాలు

గాండ్లపెంట : మండల పరిధిలోని కటారుపల్లి పంచాయతీలో శ్రీ యోగి వేమన బ్రహ్మోత్సవాలు ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 2న మహాశక్తి పూజ, 3న బండ్లు మెరువన, పానకపల్లారం నిర్వహిస్తారన్నారు. 4న తిరునాళుల ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచే కాక కర్నాటక నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తారని చెప్పారు. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

గుడిబండ : మండల పరిధిలోని పిసి.గిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇదే పాఠశాలలో చదివిన బైరేపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి తిప్పేష్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ పరీక్షలు రాయడానికి అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల మీట్

పుట్టపర్తి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికను చదివి సభ్యులకు వినిపించారు. ఈ సమావేశంలో ఎంపిపి రమణారెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డితో పాటు ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

చిలమత్తూరు : మండలంలోని దేమకేతేపల్లి ఎస్సీ కాలనీలో పెనుకొండ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్తీక్ ఆధ్వర్యంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల హక్కుల గురించి వివరించారు. కాలనీవాసుల భూసమస్యలు ఇతర వినతులను స్వీకరించి వాటి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒతోపాటు ఎంపిటిసి సుధాకర్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా సంఘం మండల అధ్యక్షులుగా సూర్యనారాయణ రెడ్డి

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులుగా జగరాజుపల్లికి చెందిన ఎం. సూర్యనారాయణ రెడ్డి నియమింపబడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు, మండలవ్యవసాయ శాఖ సిబ్బంది అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ గంగాద్రి. ఎంపిపి రమణారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి హబ్... పట్టణ ప్రణాళిక విభాగం



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘంలో అన్ని విభాగాల్లోనూ అవినీతి రాజ్యమేలుతుందని.... పట్టణ ప్రణాళిక విభాగం అయితే అవినీతికి హబ్ గా మారిందని కౌన్సిలర్ శివ ఆరోపించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు 41 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కౌన్సిలర్ రమేష్ కుమార్ ప్రతి అంశాన్ని చైర్ పర్సన్ ర్యాటిపై చేయడాన్ని అభ్యంతరం తెలిపారు. అత్యవసర పనులకు సంబంధించిన అంశాలను మాత్రమే రాటిఫై చేయాలని సూచించారు. అజెండాలోని 14, 15 అంశాలకు సంబంధించి అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు డీసెంట్ నోటీసును చైర్ పర్సన్ ఇంద్రజకు ఇచ్చి రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ అధికారులకు వార్డు కౌన్సిలర్లు అంటే కనీస గౌరవం లేదని, వార్డుల్లో తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పనులు చేస్తున్నారని కౌన్సిలర్ నాసిరబాను వాపోయారు. వార్డులో నెలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీస స్పందన సైతం అధికారుల్లో లేదన్నారు. తాము కౌన్సిలర్లు అని చూపించాలంటే ప్రతినెల ప్రమాణస్వీకారం చేయాల్సిన దుస్థితి హిందూపురం పురపాలక సంఘంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల చర్యల వల్ల పార్టీ పరువు మంటగలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అన్ని విభాగాల్లోనూ ప్రధాన అధికారుల కొరత ఉందని, దీనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని మున్సిపల్ చైర్ పర్సన్‌ను ప్రశ్నించారు. అవినీతికి హబ్ గా పట్టణ ప్రణాళిక విభాగం మారిందని, బైపాస్ రోడ్డులో సర్వే నంబర్ 95/2 హిందూపురం పార్ట్ 2 లో ఉన్న కమర్షియల్ స్థలాన్ని రెసిడెన్షియల్ జోన్ గా మార్చడంతో పాటు అక్కడ పాత భవనం ఉన్నట్లు సృష్టించి, ఆ పాత భవనం పడగొట్టి నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు చూపుతున్నారని ఆరోపించారు.

కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

పురపాలక సంఘానికి రావలసిన దాదాపు రూ. 60 లక్షల పన్ను అధికారులు ఎగ్గొట్టారన్నారు. దీంతోపాటు పట్టణంలో వివిధ ప్రాంతాలలో షెడ్ల నిర్మాణం పేరుతో భారీ అవినీతి జరుగుతోందని ఆరోపించారు. దీనిపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఆనంద్ కుమార్ కౌన్సిల్ కు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని, చైర్ పర్సన్ కు మాత్రమే సమాధానం చెప్తానని చెప్పడంతో సమావేశం కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లతో పాటు కౌన్సిలర్లు అందరూ గౌరవ కౌన్సిల్ ను అగౌరవపరిచే విధంగా ఈసీపీ మాట్లాడాలని నిలబడి నిరసన తెలిపారు. చివరకు ఏసీపీ క్షమాపణ చెప్పడంతో పాటు విచారణ చేసి నివేదికను కౌన్సిల్ దృష్టికి తీసుకు వస్తానని చెప్పడంతో సభ్యులందరూ శాంతించారు. మూడు అంశాలు మినహాయించి మిగిలిన అన్ని అంశాలు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అన్ని విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం రద్దు చేయాలని డీసెంట్ నోటీసు

ప్రజాశక్తి-హిందూపురం

ఇటీవల హిందూపురం పురపాలక సంఘంలో నిర్వహించిన ఖాళీ స్థలంతో పాటు పెద్ద కూరగాయాల మార్కెట్ బహిరంగ వేలం రద్దు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజకు డీసెంట్ నోటీసు ఇచ్చారు. పురపాలకసంఘ పరిధిలో బహిరంగ వేలం నిర్వహణలో జరిగిన మతలబు గురించి ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి సభ్యులు స్పందించారు. ఈ విషయంపై శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రజాశక్తిలో వచ్చిన కథనాన్ని చూపించి, బహిరంగ వేలంను రద్దు చేయాలని చైర్‌పర్సన్‌కు డీసెంట్ నోటీసు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతు గత నెల నిర్వహించిన బహిరంగ వేలం పాటలను రద్దు చేసి, తిరిగి వేలం పాటలు నిర్వహించి, పురపాలక సంఘానికి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పుట్టపర్తి అభివృద్ధిపై సవాలుకు సిద్ధం : పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఎవరు ఏం చేశారో, ఎవరు దోచుకుంటునారో శనివారం సత్యమ్మ గుడి దగ్గర తేల్చు కొందాం రా అంటూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దుద్దుకుంట సవాలుకు తాను, తమ నాయకులు కట్టుబడి ఉన్నామన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు సత్తెమ్మ గుడి దగ్గర ఇద్దరం ప్రమాణం చేద్దామని పల్లె సవాల్ చేశారు. అదే విధంగా దుద్దుకుంట పై టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్రలో చేసిన విమర్శలకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజల సమక్షంలోనే బహిరంగంగానే చర్చిద్దామని పల్లె అన్నారు.

30 సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి మూడేళ్లలో చేశాం

ప్రజాశక్తి-సోమందేపల్లి

టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలు పని చేసిన సమయంలో కూడా చేయని అభివృద్ధిని మ ఎమ్మెల్యే శంకర్ నారాయణ మూడు సంవత్సరాల చేసి చూపించాడని సోమందేపల్లి వైసీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు నరసింహమూర్తి, వెంకటరత్నం తదితరులు మాట్లాడారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్, బీకే పార్థసారథి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పార్థసారథి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సోమందేపల్లి చెరువులో కోట్ల రూపాయలు లంచం తీసుకొని రోడ్డు వేయించారని మండల వ్యాప్తంగా అనేక కంకర ఫ్యాక్టరీల యజమానులతో కుమ్మక్కై వారికి అనుమతులు ఇప్పించి పచ్చని పంట పొలాలను నాశనం చేశారని, ఊటుకూరు రైతుల భూములను కియా అనుబంధ సంస్థలకు ఇప్పించి కోట్ల రూపాయల అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. ఇదే మండలంలో తన మాట వినలేదని దళిత సర్పంచికి చెక్ పవర్‌ను రద్దు చేయించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు జిల్లా వ్యాప్తంగా ఎనిమిది పదవులు ఇస్తే జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసిపి ప్రభుత్వం సుమారు 20 మందికి పదవులు ఇచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అంజి నాయక్, నాగరాజు, బాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ది సెల్ఫీయాత్ర : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పెనుకొండ

నారా లోకేష్ చేపట్టింది యువగళం పాదయాత్ర కాదని , సెల్ఫీ యాత్ర అని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఎద్దేవా చేశారు. శుక్రవారం పెనుకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అవగాహన లేకుండా లోకేష్ పాదయాత్ర జరుగుతోందన్నారు. లోకేష్ ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి పై మాట్లాడితే రాయలసీమ దాటే లోపల ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. వైసపిఇ పారిశ్రామిక అభివృద్ధికి ఎప్పుడూ అవరోధం కాదని,రిజర్వాయర్ వద్ద ఉన్న భూములను మాత్రమే వెనక్కి ఇప్పిస్తామని చెప్పారని అన్నారు. పెనుకొండ అభివద్ధిపై శ్వేత పత్రం విడుదల చేస్తామని చర్చకు ఎప్పుడైనా రావాలని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాములు, రొద్దం ఎంపీపీ చంద్రశేఖర్, నాయకులు జయశంకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగలూరు బాబు, కొండలరాయుడు, వెంకటరామిరెడ్డి,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

అవినీతిపై చర్చకు సిద్ధమా.? : టిడిపి

ప్రజాశక్తి -పెనుకొండ

నియోజకవర్గం ఈ నాలుగేళ్లలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ చేసిన అభివృద్ధి, అవినీతి పై చర్చకు సిద్ధం అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజక వర్గం లో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సక్సెస్ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొంతమంది పనిగా పెట్టుకొని లోకేష్ పాదయాత్ర కు వస్తున్న ప్రజాదరనను చూసి ఓర్వలేక లేనిపోనివి మాట్లాడుతున్నారన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని సవితమ్మ తెలిపారు. తాను కమ్మ సవితమ్మ నా లేక కురుబ సవితమ్మ అనేది ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవ నాయుడు, గుట్టూరు సూర్యనారాయణ, శ్రీరాములు, త్రివేంద్ర, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మణికంత, దాదు, నరసింహ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సవితమ్మ , తదితరులు

విద్యార్థిని మృతి ఘటనలో ఇద్దరు సస్పెన్షన్

చిలమత్తూరు : మండలంలోని టేకులోడు గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మహిత(14) అనే విద్యార్థిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆమె మృతి చెందినట్లు ప్రాథమికంగా తేలడంతో స్టాఫ్ నర్స్ పద్మావలి, హౌస్ ఇంచార్జ్ కోమళిని సస్పెండ్ చేసినట్లు ఏజీవో రాజేంద్ర కుమార్ రెడ్డి, గురుకులాల జిల్లా కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. విద్యార్థిని మృతికి గల కారణాలపై శుక్రవారం స్థానిక టేకులోడు గురుకుల పాఠశాలలో సిబ్బంది, విద్యార్థినులను వారు విచారించారు. విద్యార్థినుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని డిప్యూటీ డిఎంహెచ్ఒ మందలించారు. సుదూర ప్రాంతాల నుండి తల్లిదండ్రులను వదిలి రెసిడెన్షియల్‌గా ఉన్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల్లా చూసుకోవాలని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థినులు గొంతు సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారని అన్నారు. ప్రభుత్వం వైపు నుండి అన్ని రకాల సహకారం ఉన్న కేవహిక్కడి సిబ్బందిఇ నిర్లక్ష్యం వల్ల ఇలాంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తాయని అన్నారు. ఈ మేరకు ఏజీవో రాజేంద్ర కుమార్ రెడ్డి,గురుకులాలా జిల్లా కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమికంగా స్టాఫ్ నర్స్,హౌస్ ఇంచార్జ్ ని సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పూర్తీ విచారణ అనంతరం ఇందుకు కారణం అయిన వారాందరిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ రంగస్వామి, ఎంఇఒ నాగరాజు నాయక్, డాక్టర్ తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సిపిఎం సీనియర్ కార్యకర్త మృతి

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలోని గౌరాపురం చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త మునిప్ప (55) అనారోగ్యంతో మృతిచెందాడు. మునిప్ప మృతికి స్థానిక నాయకులు సంతాపం వ్యకం చేశారు. స్థానిక సుందరయ్య కాలనీలో నాయకులు రమణ, శ్రీరాములు, కుల్లాయప్ప, కాలనీవాసులు కాంతమ్మ ,నరసమ్మ, రెడ్డమ్మ ,నరసింహులు, చంద్ర కిష్టమ్మ, రంగమ్మ తదితరులు మునిప్ప మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

పేకాట జూదరులు అరెస్టు

లేపాక్షి : మండల పరిధిలోని మైదుగోళం గ్రామ శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 8మందిని అరెస్టు చేసినట్లు ఎసఐ మునీర్ అహ్మద్ తెలిపారు. నిందితుల నుంచి రూ. 81,500 నగదు, 5ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

పుడా వైస్ చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్

పుట్టపర్తి అర్బన్ : పుడా వైస్ చైర్మన్ గా మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్ గా గతంలో పనిచేసిన నరేష్‌కృష్ణ సెలవులో వెళ్లడంతో కమిషనర్ వెంకటరామిరెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్ లు తిప్పన్న, శ్రీలక్ష్మి, పుడా చైర్పర్సన్ లక్ష్మీ నరసమ్మ, కౌన్సిలర్లు సాయి గీత, సూర్య గౌడ్, నాయకులు నారాయణరెడ్డి, గంగాద్రి తదితరులు కమిషనర్ ను సన్మానించారు.

చలివేంద్రం ప్రారంభం

హిందూపురం : ప్రస్తుత వేసవి కాలంలో కోర్టు ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అదనపు జిల్లా జడ్జి శైలజ పేర్కొన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమెతో పాటు న్యాయమూర్తులు శ్రీధర్, స్పందన, రాజ్యలక్ష్మి, ఆనంద తీర్థ, సుకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఇందాద్. న్యాయవాదులు నాగభూషణరావు, నాగప్ప, సత్యనారాయణ, నాగరాజు, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ముందు ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద లిటిల్ ఏంజిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

'జాబిలి'కి నెల్సన్ మండేలా శాంతి పురస్కారం

పెనుకొండ : పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు,కవి,సమాజ సేవకుడు జాబిలి చాంద్ బాషా నెల్సన్‌మండేలా శాంతి పురస్కారం అందుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా, రచయితగా, సాహితీ విమర్శకుడిగా సమాజానికి సేవచేస్తున్న జాబిలిని ప్రోత్సహిస్తూ మనం ఫౌండేషన్ చైర్మన్ డా కె.చక్రవర్తి ఇంటర్నేషనల్ నెల్సన్ మండేలా శాంతి పురస్కారాన్ని శుక్రవారం సాయంత్రం అంతర్జాల వేదిక ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా జాబిలి మాట్లాడుతూ ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

ఎండియు వాహనంతోనే బియ్యం పంపిణీ

గోరంట్ల : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎండియు వాహనంతోనే కార్డుదారులకు వారి ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని తహశీల్దార్ రంగనాయకులు ఆదేశించారు ఈ సందర్భంగా పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం శుక్రవారం మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎండియు వాహనం ద్వారానే బియ్యం పంపిణీ చేయాలన్నారు. పంపిణీ చేయు సరుకు వివరాలు బోర్డులో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి మనోహర్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వేలంపాటలో పంచాయతీకి పెరిగిన ఆదాయం

కొత్తచెరువు : 2023 - 24 సంవత్సరానికి గాను మేజర్ గ్రామపంచాయతీలోనే శుక్రవారం నిర్వహించిన షాపింగ్ గదుల వేలం పాటలో పంచాయతీకి ఆదాయం పెరిగింది. సర్పంచి రాధా అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా వ్యాపారులు పోటీ పడ్డారు. దీనితో పంచాయతీకి ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపాల్, సర్పంచి భర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

మడకశిర : కక్షిదారులకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా న్యాయవాదులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూతనంగా ఎన్నికైన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు ఆవరణం లో వుంటున్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పళారం లోకేష్, కార్యదర్శిగా విజయ భాస్కర్, సహాయ కార్యదర్శిగా బాబునాయక్‌తో పాటు పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కదిరి టౌన్ : స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కదిరి బార్ అసోయేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షులుగా లింగాల లోకేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాలుగా అధ్యక్షుడిగా కొనసాగిన లింగాల లోకేశ్వర్ రెడ్డి మూడోసారి కూడా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడిని పలువురు న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్ఎండి ఫైజుల్లా, ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయుడు, కార్యదర్శిగా శశికాంత్, ట్రెజరీగా చత్రే నాయక్, సహాయ కార్యదర్శిగా ముళ్ళ ప్రభాకర్ రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

పెనుకొండ : పట్టణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నిల అధికారులు లాయర్ నాగేశ్వరీ, న్యాయవాది నరేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా డి.నాగార్జున విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా బి. మహమ్మద్ షానవాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కమలాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా డి. వినోద్ నాయక్, ట్రెజరర్ గా డి.రాజేష్ నాయక్, లైబ్రరీ సెక్రటరీగా విక్రాంత్ నాయక్ గెలుపొందారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ సభ్యులుగా శ్రీరాములు, అబూబకర్, ధర్మేందర్ రెడ్డి, అబ్దుల్ ముజీబ్ ఖాన్ పఠాన్, వై.సి.అశ్వర్థ నారాయణ విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలలో సీనియర్ న్యాయవాదులు ఎం. భాస్కర్ రెడ్డి, మలిరెడ్డి, శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విశ్వనాథ్, శివశర్మ, లక్ష్మినారాయణ, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, అశ్వర్థనారాయణ, కృష్ణమూర్తి, శరత్, గుండా చారి, లక్ష్మినారాయణ, మోహన్ నాయక్, నాగిరెడ్డి, శ్రీనివాసులు, విశ్వనాథ్ నాయక్, జావీద్, బాలాజీ, ప్రకాష్, మహేష్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.






ఎన్నికైన పెనుకొండ బార్‌అసోసియేషన్ సభ్యులు

హిందూపురం : హిందూపురం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల పరిశీలకులు రామనాథం శాస్త్రి పర్యవేక్షణలో సీనియర్ న్యాయవాదులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా డిఆర్ హిదాయతుల్లా ఖాన్, ఉపాధ్యక్షులుగా కెహెచ్ గోపాల్, కెఎల్ వన్నెరప్ప, కోశాధికారిగా జిఆర్ సిద్దు, సంయుక్త కార్యదర్శులుగా రకీబ్, హెచ్ కె వెంకటేశ్వరరావు, గ్రంథాలయ ఇన్‌ఛార్జిగా సి మురళి, మహిళా ప్రతినిధిగా ఏ కళావతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎంపికైన నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, నాగప్ప, సుదర్శన్, శివశంకర్, కృష్ణమూర్తి, శ్రీరాములు, నాగరాజు రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ధర్మవరంలోని కోర్టులోనున్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నూతన కమిటీని ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంపీ సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా విజయ రాఘవేంద్ర, సహాయ కార్యదర్శిగా బాలసుందరి, లైబ్రరీ కార్యదర్శిగా వెంకట్రామిరెడ్డి, కోశాధికారిగా బిల్లే రవిని ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.



ధర్మవరం బార్‌అసోసియేషన్ సభ్యులు



కదిరి బార్ అసోసియేషన్ సభ్యులు



హిందూపురం బార్ అసోసియేషన్ సభ్యులు